అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
బుధవారం 04, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :256 | పేజీలు :05

## సంచలనాల ములుగు !

- మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం
- 70 వేలకుపైగా చెట్లు నేలమట్టం..
- మూడు నెలల్లోనే 5.3 తీవ్రతతో భూకంపం..
- నాలుగు రాష్ట్రాలకూ ప్రకంపనలు..
- ఇన్ ఫార్మర్ల నెపంతో ఆదివాసీల హత్యలు
- నక్సలైట్లు, పోలీసులకు మధ్య దాడులు.. ప్రతిదాడులు

02



## హైకోర్టుకు హరీశ్‌రావు

- న్యాయస్థానంలో క్వాష్ పిటిషన్ దాఖలు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిమాణం

03


## ఏసీబీ వలలో మార్కెటింగ్ ఆఫీసర్



- రూ.7 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన శ్రీనివాస్
- నిర్మల్ జిల్లాలో ఘటన

02

## రేపే యాప్ ఓపెన్



- సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభం
- ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అంకురార్పణ
- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం

02

## వామ్మో.. క్రాస్ రోడ్డు

- పెద్దకోడపాక క్రాస్ వద్ద భరించలేని కంపు!
- పొలాల్లోకి చేరుతున్న ఓ ఫంక్షన్ హాల్ డ్రైనేజీ
- దుర్వాసనతో ముక్కు మూసుకుంటున్న ప్రయాణికులు

03



# ఈ నగరానికి ఏమైంది?

- కలకలం రేపుతున్న హత్యలు.. హత్యాయత్నాలు
- నిన్న ఒక్కరోజే రెండు వేర్వేరు ఘటనలు
- వరంగల్‌లో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ మర్డర్
- కాజీపేటలో వృద్ధుడిపై ఎటాక్..
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న కేసులు

ఓరుగల్లులో రౌడీయిజం మళ్లీ జడలు విప్పుతోంది. ప్రశాంతంగా ఉన్న నగరంలో అసాంఘిక శక్తులు అరాచకం సృష్టిస్తున్నాయి. హత్యలు, హత్యాయత్నాలతో క్రైమ్ రేట్ క్రమంగా పెరుగుతోంది. వివాహేతర సంబంధాలు, ఆర్థిక లావాదేవీలు, పాతకక్షలు.. హత్యలకు కారణమవుతున్నాయి. మరోవైపు చాపకింద నీరులా విస్తరిస్తున్న వ్యభిచారం, రోజు వెలుగులోకి వస్తున్న గంజాయి కేసులు, చైన్ స్నాచింగ్ లు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. 2023 పోలీస్ కమిషనరేట్ పరిధిలో 44 హత్యలు జరగగా.. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకే నెలకు సగటున నాలుగు చొప్పున హత్యలు జరగడం కలవర పెడుతోంది. తాజాగా నిన్న వరంగల్ లో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ను కిరాతకంగా హత్య చేయగా.. కాజీపేటలో వృద్ధుడిపై కత్తితో దాడిచేసి హత్యకు యత్నించడం కలకలం రేపింది. వరుస ఘటనలు పోలీసులకు సవాల్ గా మారుతున్నాయి. రౌడీ షీటర్లపై నిఘా లోపించడం వల్లే అరాచకాలు మితిమీరుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

– అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- యథేచ్ఛగా గంజాయి వినియోగం, రవాణా ..
- విచ్చలవిడిగా వ్యభిచారం దందా..
- వరుస చోరీలు.. చైన్‌స్నాచింగ్‌లతో ఆందోళన..
- రౌడీషీటర్లపై నిఘా ఎక్కడ ?

05

## మేడారం మిస్టరీ..

మేడారం అడవులను ఫారెస్ట్ అధికారులు బుధవారం పరిశీలించారు. భూకంప కేంద్రం మేడారం అడవుల్లోనే నమోదయి ఉండడంతో.. ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో వారి సూచనల మేరకు ఆగమేఘాల మీద.. జిల్లా అటవీశాఖ అధికారితోపాటు ప్రాంతీయ అటవీశాఖ అధికారులు.. అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. మేడారం అడవుల్లోనే భూకంప కేంద్రం ఉందని నిర్ధారణకు వచ్చారు. **–అక్షరదర్బార్, ములుగు**

- తాడ్వాయి అడవుల్లో ఫారెస్ట్ అధికారుల పర్యటన
- భూకంప కేంద్రం నిర్ధారణ
- వరుస వైపరీత్యాలపై లోతుగా అధ్యయనం

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




- మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం
- మూడు నెలల్లోనే 5.3 తీవ్రతతో భూకంపం..
- ఇన్‌ఫార్మర్ల నెపంతో ఆదివాసీల హత్యలు
- చల్పాక అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్..
- మిస్టరీగా మారిన వాజేడు ఎస్సై ఆత్మహత్య
- వరుస విపత్తులు.. సంచలన ఘటనలు
- నిత్యం వార్తల్లో నిలుస్తున్న అడవుల జిల్లా..
- తీవ్ర భయాందోళనలో ఏజెన్సీ ప్రజలు

### మేడారం కేంద్రంగా భూకంపం

తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు వణికించాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి 7.28 వరకు పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. బుధవారం ఉదయం 7:27 గంటలకు ములుగు కేంద్రంగా రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. ములుగు జిల్లాలో మేడారం, మారేడుపాక, బోర్ల గూడెం మధ్య ప్రాంతంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూమి లోపల 40 కి.మీ లోతున భూకంపం వచ్చినట్టు గుర్తించారు. ఇదే భూకంపం మరో 10 కిలోమీటర్లు ఎక్కవ లోతులో వచ్చి ఉంటే ప్రమాద తీవ్రత మరింతగా ఉండేదని అధికారులు అంచనా వేస్తున్నారు. భూకంపం తీవ్రతకు తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఒడిషా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపణలు సంభవించాయి. తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలు భూకంపాలు సంభవించే జోన్‌లో ఉన్నాయి. నదీ తీర ప్రాంతాలు, బొగ్గు గనులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో తరచూ భూ ప్రకంపనలు నమోదవుతుంటాయి. భూమి పొరల్లో జరిగే సర్దుబాట్ల వల్ల కూడా అప్పుడప్పుడు ప్రకంపనలు నమోదవుతుంటాయి. బుధవారం సాధారణం కంటే ఎక్కువగా ఈ ప్రకంపనలు నమోదు కావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

# సంచలనాల ములుగు!

**అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

పచ్చటి అడవులు, జాలువారే జలపాతాలతో కనువిందు చేసే ములుగు జిల్లాపై ప్రకృతి కన్నెర చేస్తోంది. వరుస విపత్తులు, సంచలన ఘటనలకు కేరాఫ్‌గా నిలుస్తోంది. 90 రోజుల క్రితం సుమారు 70 వేలకుపైగా చెట్లు నేలకూలిన ప్రాంతంలోనే ఇవాళ భూమి 5.3 తీవ్రతతో కంపించడం కలకలంరేపుతోంది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు అయ్యింది. అంతేగాక నాలుగు రాష్ట్రాలను వణికించిన భూప్రకంపణలు మేడారం కేంద్రంగానే సంభవించాయని తేలడంతో ఏజెన్సీ ప్రజలు భయాందోళకు గురవుతున్నారు. మరోపక్క నక్సలైట్లు, పోలీసులకు మధ్య దాడులు.. ప్రతిదాడులు, ఇన్‌ఫార్మర్ల నెపంతో హత్యలు, ఎన్‌కౌంటర్లు.. వంటి వరుస సంఘటనలు ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వాజేడు ఎస్సై హరీష్ సూసైడ్ ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈక్రమంలోనే ములుగు జిల్లా ఏదో ఒక సంచలన ఘటనతో నిత్యం వార్తల్లో నిలుస్తోంది.

## సుడిగాలి బీభత్సం.. భారీ విధ్వంసం

మళ్లీ మేడారం ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఆగస్టు 31న తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో పెద్దఎత్తున గాలి దుమారం, సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. సుమారు 70 వేలకు పైగా చెట్లు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో మహావృక్షాలు సైతం చిగురుటాకుల్లా రాలిపోయాయి. ప్రకృతి బీభత్సం కారణంగా రూ.152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ అధికారులు ఇటీవల అంచనా వేశారు. టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులే ఈ స్థాయిలో చెట్లను కూల్చివేస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ములుగు అడవి చరిత్రలోనే కనీవినీ ఎరుగని బీభత్సమని అధికారులు పేర్కొన్నారు. భారీ విధ్వంసానికి గురైన ఈ అడవి పునరు జ్జీవనానికి కనీసం మరో పది ఏండ్లు పడుతుందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## అన్నదమ్ములను హత్య చేసిన మావోయిస్టులు

గతనెల 22న వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న పెనుగోలు కాలనీ (బాలలక్ష్మీపురం) గ్రామంలో ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు ఇద్దరిని హతమార్చారు. పంచాయతీ కార్యదర్శి ఉయిక రమేశ్, ఉయిక అర్జున్ ను గొడ్డళ్లతో నరికి చంపారు. వరుసకు అన్నదమ్ములైన రమేశ్, అర్జున్‌ను మావోయిస్టులు హతమార్చడంతో పెనుగోలు కాలనీ గ్రామస్థులతోపాటు మండలవాసులు ఉలిక్కిపడ్డారు. తమ కదలికలను పోలీసులకు చేరవేస్తున్నారని, ఈ విషయమై పలుమార్లు హెచ్చరించినా తీరు మార్చుకోకపోవడంతో హతమార్చినట్టు భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం–వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరిట ఘటనా స్థలంలో లేఖలు వదిలివెళ్లారు. రమేశ్, అర్జున్ హత్యలను ఖండిస్తూ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కార్యదర్శులు, ఎంపీవోలు, స్థానిక అధికారులు గిరిజన సంఘాల నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

## భారీ ఎన్ కౌంటర్

ఏటూరు నాగారం అటవీ ప్రాంతంలో ఈనెల 1న భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ చేపట్టగా.. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడ్డారు. పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరగ్గా.. ఏడుగురు నక్సల్స్ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు బద్రు, మధు ఉండటం కలకలం రేపింది. కాగా, ఈ ఏడాది సెప్టెంబర్‌లోనూ తెలంగాణలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రాద్రి–ములుగు జిల్లాల సరిహద్దుల్లో నీలాద్రిపేట అటవీ ప్రాంతంలో గ్రేహండ్స్ బలగాలు అడవిలో కూబింగ్ చేపట్టగా... వారికి మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరగాయి. ఈ కాల్పుల్లో లచ్చన్న దళానికి చెందిన ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు.

## మిస్టరీగా వాజేడు ఎస్సై ఆత్మహత్య !

వాజేడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తించిన రుద్రరాపు హరీశ్ (30) సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం స్వగ్రామం రేగొండ మండలం వెంకటేశ్వర్లపల్లిలో అంత్యక్రియలు జరిగాయి. మండలంలోని గోదావరి బ్రిడ్జి సమీపంలోని రిసార్ట్స్‌లో గది నంబర్ 107లో సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకోవడం సంచలనంగా మారింది. ఎస్సై ఆత్మహత్య చేసుకున్న గదిని ఎస్పీ శబరీష్ పరిశీలించారు. వ్యక్తిగత కారణలతోనే ఎస్సై ఆత్మహత్యకు పాల్పడ్డాడని, డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఎలాంటి ఒత్తిడి లేదని చెప్పారు. ప్రేమ, వ్యక్తిగత వ్యవహారాలే ఎస్సై ఆత్మహత్యకు కారణమని భావిస్తున్నారు. ఆదివారం ఉదయం ములుగు జిల్లాలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్ జరగ్గా.. అదే రోజు రాత్రి హరీష్ సూసైడ్ చేసుకోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎస్సై సూసైడ్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతోంది. ఎస్సై హరీష్ ఆత్మహత్యకు ఎన్‌కౌంటర్‌కు ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# రేపే 'ఇందిరమ్మ' యాప్ ఓపెన్

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అంకురార్పణ
- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమంలో అప్లికేషన్లను స్వీకరించిన సంగతి తెలిసిందే. రేపు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇళ్ల పథకం యాప్‌ను ఆవిష్కరించనున్నారు. ఏడాది ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. గత నెలలోనే ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ప్రభుత్వం చెప్పినా, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కారణంగా పెండింగ్లో పెట్టారు. ఇప్పుడు సీఎం చేతుల మీదుగా యాప్ ప్రారంభించగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం కానుంది.

## లబ్ధిదారుల వద్దకే అధికారులు

ఈ యాప్‌లో దరఖాస్తుదారు పేరు, ఆధార్ సంఖ్య, సొంత స్థలం ఉందా ? ఆదాయం ఎంత ? గతంలో ఏదైనా గృహ పథకంలో లబ్ధి పొందారా ? అనే విషయాలపై 30–35 ప్రశ్నలు ఉంటాయి. ఇళ్లులేని వారి వద్దకు వెళ్లి అధికారులు ఆయా వివరాలను యాప్‌లో నమోదు చేస్తారు. వాటి ఆధారంగా ఈ పథకానికి ఆయా దరఖాస్తుదారులు అర్హులా ? కాదా ? అనేది తెలుస్తుంది. నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో రెండేసి చొప్పున పైలట్ ప్రాజెక్టుగా ఈ యాప్ ద్వారా దరఖాస్తుదారుల వివరాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఎలాంటి సమస్యలు తలెత్తకపోవడంతో అధికారికంగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## 4.50 లక్షల ఇళ్లు..

మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుంది. ఈ విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించుకుంది. గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నారు. దీంట్లో దివ్యాంగులకు, ఆదివాసీలకు, వ్యవసాయ కూలీలు, పారిశుధ్ధ్య కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు తెలిపారు. రెండో విడతలో ఇంటి స్థలం లేనివారికి అవకాశం కల్పించనున్నారు.

# ఏసీబీ వలలో మార్కెటింగ్ ఆఫీసర్

- రూ.7 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన శ్రీనివాస్
- నిర్మల్ జిల్లాలో ఘటన




అక్షరదర్బార్, నిర్మల్: ఏసీబీ రైడ్స్ కొనసాగుతున్నా అధికారులు నిర్భయంగా లంచాలు తీసుకుంటూనే ఉన్నారు. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఓ చోట అధికారులు ఏసీబీ వలకు చిక్కుతున్నా .. లంచావతారుల్లో మాత్రం మార్పు రావడంలేదు. తాజాగా నిర్మల్ జిల్లాలో మార్కెటింగ్ డీఎం శ్రీనివాస్ లంచం తీసుకుంటూ బుధవారం ఏసీబీకి పట్టుబడ్డారు. రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. అలాగే ఆదిలాబాద్‌లోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. అక్రమాస్తుల కేసులో కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

# హైకోర్టుకు హరీష్ రావు

- న్యాయస్థానంలో క్వాష్ పిటిషన్ దాఖలు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిమాణం



అక్షరదర్బార్, హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిమాణం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఇవాళ తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తన మీద నమోదైన కేసు కొట్టివేయాలని హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ వేశారు. సిద్దిపేట నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిసెంబర్ 1న హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. హరీశ్‌రావు తన ఫోన్‌టాప్ చేయించారని చక్రధర్ ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణల మేరకు హరీశ్‌రావుతో పాటు మాజీ డీసీపీ రాధాకృష్ణన్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. రాజకీయ కక్షతోనే తనపై కేసు నమోదు చేశారని పిటిషన్‌లో హరీశ్‌రావు పేర్కొన్నారు. నిరాధర ఆరోపణలు చేసి సంబంధం లేని కేసులో ఇరికించారని పిటిషన్‌లో ఆయన తెలిపారు. ఈ కేసు కొట్టివేయడంతో పాటు అరెస్టు చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని హరీశ్ రావు కోరారు.

# తొర్రూరులో ఘనంగా పడిపూజ

## హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : పట్టణంలోని హరిహర అయ్యప్పస్వామి దేవస్థానంలో బుధవారం మహా పడిపూజ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలపై అయ్యప్ప స్వామి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



# మృతురాలి కుటుంబానికి దొంతి పరామర్శ..

దుగ్గొండి అక్షర దర్బార్ : మండలంలోని శివంనగర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మోర్తాల గణేష్ నానమ్మ కనకమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి పిసిసి సభ్యుడు రామానంద్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూర్ కిరణ్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుకిన్ నాగరాజు మండల అధ్యక్షుడు కొత్తకొండ రవివర్మ బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు శివాజీ బండారు ప్రకాష్ శివాజీ నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకుల సుకన్య నాగరాజు సికిని శ్రీనివాస్ శ్రీనివాస్ బుసారి రామారావు పాల్గొన్నారు.

# చితి ఆరక ముందే.. మరొకరు..

## ఒకే ఇంట్లో ఇద్దరు మృతి

## మామ చావును చూసి తట్టుకోలేక తనువు చాలించిన కోడలు





అక్షర దర్బార్,రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో హృదయ విదారకర ఘటన జరిగింది. ఒకరి చితి ఆరక మునుపే మరొకరు మృతి మృతి చెందడంతో ఒక్కసారిగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మామ చావును చూసి తట్టుకోలేక కోడలు తనువు చాలించింది. వివరాల్లోకి వెళ్తే.. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కట్ల రాజిరెడ్డి (96) సోమవారం గుండెపోటుతో మృతి చెందగా, మంగళవారం దహన సంస్కారాలు చేశారు. దహన సంస్కారాలు ముగించుకుని ఇంటికి రాక ముందే పెద్ద కోడలు ఉమాదేవి (60) ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మామ, కోడలు ఒకేసారి చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# రోడ్డు పోసి ప్రజల కష్టాలు తీర్చిన సనత్..



అక్షర దర్బార్, పరకాల : పరకాల నుండి అలియాబాద్, పోచారం, గట్ల కనపర్తి మీదుగా హనుమకొండకు వెళ్లాలంటే అలియాబాద్ గ్రామం మీదుగా వెళ్లాల్సి ఉంది. అలియాబాద్ గ్రామ సమీపంలో రోడం నిత్యం నీటితో ప్రమాదాలకు నిలియంగా మారింది. దానిని గమనించిన అలియాబాద్ గ్రామానికి చెందిన యువకుడు, బిఆర్ఎస్ పరకాల మండలం యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్, గ్రామ మాజీ సర్పంచ్ జంగిలి దేవేందర్ రావులు ముందుకు వచ్చి బుధవారం రోడ్డం పనిని దగ్గరుండి పూర్తి చేయడం జరిగింది. అలియాబాద్ గ్రామం తో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు వారిరువురిని అభినందించారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న యువకులు

అక్షర దర్బార్, కేసముద్రం : తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన శ్రీకాంతాచారి త్యాగం మరువలేనదని పెనుగొండ విశ్వకర్మ యువజన సంఘం అధ్యక్షుడు కొండగూడురు శ్రావణ్ అన్నారు. శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో ఘన నివాళులర్పించారు.




సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# అ'పూర్వ' సమ్మేళనం

అక్షర దర్బార్, దుగ్గొండి : చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. పూర్వ గురువులు లక్ష్మారెడ్డి , మల్లారెడ్డి, లింగయ్య, జగదీశ్వర్, రుషి వల్భోజు రవి, మామిడి వీరయ్య, భద్రయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు నాగిశెట్టి ప్రసాద్ అందే యాదగిరి భూపతి వీరన్న అడ్డగట్ల రమేష్ శివకుమార్ సోమేశ్వర్ ఉడుగుల రాజమౌళి ఉరుల శ్రీనివాసు దాసరి శ్రీనివాసు చీకటి శ్రీనివాసు పసునూరి శ్రీనివాసు ఎండి షరీఫ్ మోర రమేష్ అందే మురళి నల్లబెల్లి సాంబయ్య సంపత్ కుమార్ సాయి లింగాపురం పేరయ్య శంకర్ నర్సయ్య రమేష్ గోపాలు పెండ్లి నరసయ్య, చింత కింది రాజమణి సుమతి జ్యోతి రజియా సరోజన రేణుక రమ సుజాత పాల్గొన్నారు.

## పెద్దకోడపాక క్రాస్ రోడ్డు

# కంపు..కంపు..!

- వద్ద భరించలేని దుర్గంధంతో ప్రయాణికుల ఇబ్బందులు
- పొలాల్లోకి చేరుతున్న ఓ ఫంక్షన్ హాల్ డ్రైనేజీ నీరు
- దుర్వాసనతో ముక్కు మూసుకుంటున్న జనం



అక్షరదర్బార్, పరకాల : సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న కొందరు తమ స్వప్రయోజనాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. పలుకుబడి కలిగిన వ్యక్తులు కావడం వల్ల అధికారులు వీరి నిర్వాకం పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో జనం అవస్థలు పడాల్సి వస్తుంది. హనుమకొండ జిల్లాలో పరకాల– హనుమకొండ మెయిన్ రోడ్ లో పరకాల పట్టణ శివారులోని పెద్దకోడెపాక క్రాస్ వద్ద నెలకొన్న పరిస్థితి ఇందుకు నిదర్శనం. ఓ ఫంక్షన్ హాల్ నుంచి వస్తున్న డ్రైనేజీతో వెదజల్లుతున్న దుర్గంధం వల్ల ఈ క్రాస్ రోడ్డు వద్ద జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హైవేపై పరకాల పట్టణ శివారులో హనుమకొండ మెయిన్ రోడ్ లోని పెద్దకోడపాక క్రాస్ రోడ్డు సమీపంలో కొన్నేళ్ల క్రితం ఓ ఫంక్షన్ హాల్ వెలిసింది. ఈ ఫంక్షన్ హాల్ నుంచి డ్రైనేజీ నీరు పక్కన ఉన్న పొలాల్లోకి చేరుతుంది. ఈ డ్రైనేజీ స్థానికంగా కంపు కొడుతుంది. కొంత దూరం వరకు దుర్వాసన వెదజల్లుతుంది. ఈ క్రమంలో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రాస్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఎక్కటం, దిగటం ద్వారా గమ్యస్థానాలకు చేరుతున్నారు. ఈ క్రమంలో ఈ క్రాస్ రోడ్ వద్ద వేచి ఉంటున్న సమయంలో ఫంక్షన్ హాల్ డ్రైనేజీ దుర్వాసన భరించలేకపోతున్నామని, ముక్కు మూసుకోవల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఫంక్షన్ హాల్ నుంచి డ్రైనేజీని నేరుగా కాలువలోకి వదిలితే ఇక్కడ దుర్వాసన వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపుతో ఇబ్బంది అవుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం కనబడటం లేదని, ఒత్తిళ్ళతో అధికారులు చర్యలు తీసుకోలేకపోతున్నారని వివిధ గ్రామాల ప్రజలు కుమిలిపోతున్నారు.

బుధవారం
04.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# పోడు పట్టాలకు ధరణి కష్టాలు..

- క్రాప్ లోన్లు ఇవ్వరు.. విరాసత్ చేయరు
- ఫారెస్ట్ పట్టాలతో ప్రయోజనం ఏదీ..?
- పోడు పట్టాలు ఉన్నా...ఫలితం సున్నా
- ధరణిలో ఎంట్రీ లేని ఆర్వోఎఫ్ఆర్ యాక్ట్
- బ్యాంకుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు
- పెట్టుబడుల కోసం గిరిజన రైతుల ఇబ్బందులు

అక్షర దర్బార్, కేసముద్రం: తెలంగాణలో పోడు భూములను నమ్ముకున్న గిరిజన రైతులకు ప్రభుత్వం పట్టాలిచ్చినా వాటి ప్రయోజనాలు మాత్రం అందడం లేదు.రాష్ట్రవ్యాప్తంగా ఫారెస్ట్ భూముల్లో పోడు వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు 2006లో కాంగ్రెస్,2023లో బిఆర్ఎస్ ప్రభుత్వాలు వేర్వేరుగా ఆర్వో ఎఫ్ఆర్ యాక్టు కింద పట్టాలి ఇచ్చింది.అయితే గిరిజనులకు ప్రభుత్వం పట్టాలిచ్చిన ఆనందం మూడ్నాల ముచ్చటగానే మిగిలిపోయింది.పట్టాలు అందించిన ధరణిలో డాటా ఎంట్రీ కాకపోవడంతో పట్టాలతో ఫలాలు పొందలేకపోతున్నారు.వ్యవసాయం కోసం అవసరమైన పెట్టుబడులకు పట్టాలు పట్టుకొని బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు.బ్యాంకుల్లో క్రాప్ లోన్లు ఇవ్వకపోవడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.గత ప్రభుత్వంలో పట్టాలు పొందిన రైతులకు రైతుబంధు రైతు బీమా మాత్రమే అందుతుండగా మిగతా ప్రయోజనాలకు మాత్రం దూరంగానే ఉన్నారు.ఫారెస్ట్ పట్టాల వివరాలు ధరణి పోర్టల్ లో నమోదైతేనే క్రాఫ్ లోన్లు ఇస్తామని బ్యాంకర్లు చెబుతుండటంతో పంట పెట్టుబడులకు పైసలు లేక వడ్డీలకు తెచ్చుకుంటున్నారు.అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గిరిజన రైతులకు ఆశలు చిగురించాయి.ఈ ప్రభుత్వమైనా తమ పట్టాలకు ప్రయోజనం చేకూరుస్తుందని గంపడాశతో గిరిజనులు ఎదురుచూస్తున్నారు.

## - 2006లోనే పట్టాలు జారీ..

అటవీ ప్రాంతాల్లోనే గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు 2006లో అప్పటి కాంగ్రెస్ వైఎస్ఆర్ ప్రభుత్వం పట్టాలు అందజేసింది.మళ్లీ 2023లో బిఆర్ఎస్ ప్రభుత్వం పోడుపట్టాలను జారీ చేసింది.అయితే అడవుల ఆక్రమణ చాలా రాష్ట్రాల్లో ఉండటంతో అప్పటికేంద్ర ప్రభుత్వం 2006లో అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చింది.దీన్ని అమలు చేసేందుకు పకడ్బందీగా విధివిధానాలు రూపొందించారు.ఈ చట్టం ప్రకారం 2005 డిసెంబర్ వరకు ఎవరైతే అటవీ భూముల్లో వ్యవసాయం చేస్తున్నారో వారందరి దరఖాస్తులు పరిశీలించి పట్టాలు ఇవ్వాలని చట్టం నిర్దేశించింది.అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి పల్లెలో గ్రామసభలు నిర్వహించి అడవుల్లో పోడు చేసుకుని వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతుల వివరాలు సేకరించి అటవీ భూములకు పట్టాలు ఇచ్చారు...

## - బీఆర్ఎస్ హయాంలో పట్టాలు..

బిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు భూములపై దృష్టి సారించింది. ఎన్నికల ప్రచారంలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని అప్పటి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోని పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన చేసింది.ఈ క్రమంలో మూడేళ్ల క్రితం గిరిజన రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని గిరిజన రైతులకు పోడు పట్టాలను జారీ చేశారు.

## - విరాసత్ కు ఆటంకమే...

దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్నా వారికి వారసత్వంగా వచ్చిన భూములు విరాసత్ కావడం లేదు. తాత ముత్తాతలు సాగుచేసిన భూములకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అయితే పట్టాదారు మృతి చెందిన అనంతరం వారసులు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న ఫలితం లేదు.ఈ దరఖాస్తులను అధికారులు వారి వద్ద ఉన్న వివరాలు సరి చూసి వారసుల పేర్ల మీద కొత్త పట్టా జారీ చేయాలి కానీ పట్టాదారుల తదనంతరం వారసులకు విరాసత్ చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ప్రభుత్వం జారీచేసిన బోర్ పట్టాలు విరాసత్తులు కాక అనేక మంది గిరిజన రైతులు ఇబ్బంది పడుతున్నారు.

## - క్రాప్ లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

గిరిజన రైతులకు పోడు భూములకు పట్టాలిచ్చిన బ్యాంకర్లు క్రాఫ్ లోన్లు ఇచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. ధరణిలో పట్టాదారు పేరు ఎంట్రీ చేయకపోవడంతో రైతులు పంటల సాగు చేసుకునేందుకు క్రాఫ్ లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిరుగుతే ధరణిలో ఎంట్రీ అయితేనే లోన్లు ఇస్తామంటూ బ్యాంకర్లు కరాకండిగా చెబుతున్నారు. దీంతో గిరిజన రైతులు అయోమయంలో పడిపోయారు.ధరణి పోర్టల్ లో ఎంట్రీ అయినా పట్టాలకే క్రాఫ్ లోన్ లను ఇవ్వాలని ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకొచ్చింది.దీంతో ఫారెస్ట్ భూములకు పట్టాలిచ్చిన ధరణిలో ఎంట్రీ కాకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

## - ధరణి పోర్టల్ లో లేకపోవడంతోనే..

దశాబ్దాల కాలంగా అనేక అటవీ ప్రాంతాల్లో గిరిజన రైతులు అడవులను పోడు చేసుకుని సాగు చేసుకుంటున్నారు.ఈ క్రమంలో గత ప్రభుత్వాలు గిరిజన రైతులకు అందించిన పట్టాలు ధరణి పోర్టల్ లో లేకపోవడంతో అనేక కష్టాలు ఎదురవుతున్నాయి. అయితే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కూడా పోడు భూముల నిర్ధారణ చేసి రైతులకు యాజమాన్య హక్కులు కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద పట్టాలను పంపిణీ చేశారు. అయితే పట్టాలు అందించినప్పటికీ సాంకేతిక లోపాల కారణంగా ధరణిలో ఎంట్రీ చేయలేకపోయారు.దీంతో విరాసిత్ ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఫలితం దక్కడం లేదు..



ధర్నా చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

# హమాలీల కూలీరేట్లను పెంచాలి

- ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేష్

అక్షర దర్బార్, దుగ్గొండి: పెరుగుతున్న ధరలకు అనుకూలంగా హమాలీల కూలీ రేట్లను పెంచి ఆదుకోవాలని ఏఐఎఫ్ టి యూ న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గిన్నిబావిలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మోడం మల్లేశం హాజరై మాట్లాడారు. గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడులను రద్దుచేసి, గత కార్మిక చట్టాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో, యూనియన్ నాయకులు సీపతి పోషాలు రవికుమార్, చిరంజీవి, కొమురన్న, కట్టన్న, బాబు, సోనె బోయిన ఐలయ్య, మల్లేష్, రాములు, సదానందం, లింగన్న, మైపాల్, మాస్ కుమార్, రాజేందర్, శరత్, రాజశేఖర్, నరేష్, కిట్టు, ప్రభాకర్ రాజు, శంకర్, రాజు, రవి, సుక్క వీరన్న పాల్గొన్నారు.

# పరకాల ఏజీపీగా శంకర్



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది లక్కం శంకర్ ను పరకాల ఏజీపీగా నియమిస్తూ హనుమకొండ జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బుధవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్కం శంకర్ కు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు గౌరవం ఇస్తుందని అన్నారు. ఏజీపీగా పేదలకు న్యాయం అందించాలని సూచించారు.

# 7న జిల్లాలో మంత్రుల పర్యటన

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈ నెల 7న భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు రాష్ట్ర మంత్రులు వస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభకు ఎలాంటి అంతరాయం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

అక్షర దర్బార్, పరకాల : ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని 18, 19వ వార్డులో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల మోసపూరిత మాటలు విన్న ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామంటే ఉన్న గూడును విప్పి పందిరి వేసుకుని జీవిస్తున్నారన్నారని, పరకాల పట్టణ అభివృద్ధికి ప్రైవేట్ కన్సల్టెన్సీ ద్వారా డిపిఆర్ ను తయారుచేసామని, త్వరలో నిర్మాణ పనులు చేపట్టబోతున్నామని అన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలు ఏర్పాటుచేసి గ్రామాల్లో ఉన్న వారికి ప్రయారిటీ ప్రకారం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, ఆర్డిఓ డాక్టర్ నారాయణ, పరకాల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సుష్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాం నిర్మాణ స్థలం పరిశీలన

అక్షర దర్బార్, పరకాల : పరకాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పైడిపెల్లి గ్రామ శివారులో చలి వాగు చెక్ డ్యాం నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, ఏఈ విన్సెంట్ బాబు. వారితోపాటు పిఎసిఎస్ డైరెక్టర్ నాగుల అశోక్, ఏఎంసీ డైరెక్టర్ దాసరి భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ మాచవేన రాజు, గుండెబోయిన ఈరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం క్రీడా కప్ 5కే రన్ సక్సెస్ చేయండి

**టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**



అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ పట్టణంలో గురువారం ఉదయం జరిగే ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కే రన్ ను విజయవంతం చేయాలని ప్రజా పాలన మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఈ 5కె రన్ ను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువతి, యువకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు అందరూ ఈ రన్ లో పాల్గొనాలని ఆయన కోరారు. ఉదయం 6 గంటలకు కోర్టు సెంటర్ నుంచి నర్సంపేట బైపాస్ వరకు ఈ రన్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. ఆరోగ్య తెలంగాణగా సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో గ్రామీణ క్రీడలు సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడం జరుగుతుందని, అందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.

# మేడారం మిస్టరీ..

- తాడ్వాయి అడవుల్లో ఫారెస్ట్ అధికారుల పర్యటన
- భూకంప కేంద్రం నిర్ధారణ
- వరుస వైపరిత్యాలపై లోతుగా అధ్యయనం

అక్షరదర్బార్, ములుగు: మేడారం అడవులను ఫారెస్ట్ అధికారులు బుధవారం పరిశీలించారు. భూకంప కేంద్రం మేడారం అడవుల్లోనే నమోదయి ఉండడంతో.. ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో వారి సూచనల మేరకు ఆగమేఘాల మీద.. జిల్లా అటవీశాఖ అధికారితోపాటు ప్రాంతీయ అటవీశాఖ అధికారులు.. అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. మేడారం అడవుల్లోనే భూకంప కేంద్రం ఉందని నిర్ధారణకు వచ్చారు. భూకంపం వల్ల అటవీ ప్రాంతంలో ఎక్కడా ఎటువంటి నష్టం జరగలేదని నిర్ణయానికి వచ్చారు. అయితే తమ పరిశీలనలో మేడారం అడవుల్లోనే వర్షం కురవడం.. మిగత ప్రాంతంలో వర్షం లేకపోవడాన్నిసైతం అధికారులు గుర్తించారు. భూకంపం గురైన ప్రాంతంలోనే వర్షం కురవడం దేనికి సంకేతం అనే కోణంలో ఉన్నతాధికారులు పరిశీలన చేపట్టారు. మరోవైపు మేడారం అటవీ ప్రాంతంలోనే గోదావరి నది సైతం ప్రవహిస్తుంది. గోదావరి నది బెల్ట్‌లో భారీగా భూ ప్రకంపనలు చెలరేగినట్లు శాస్త్రవేత్తలు నిర్ధారణకు వచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ సైతం ఇదే ప్రాంతంలో నిర్మించి ఉండడం.. నీటిని నిల్వ చేసి ఉండడం.. ఆ ఒత్తిడితో భూమి పొరల్లో జరిగిన సర్దుబాటు అనే చర్చ సైతం సాగుతుంది.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మహాదేవపూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లోని ఫైల్స్, రికార్డ్స్ ను పరిశీలించారు అలాగే గ్రామంలోని సీసీ కెమెరాల పనితీరును కేసుల పురోగతిపై సిఐ రామచంద్రరావుకు ఎస్సై పవన్ కుమార్ కు సూచనలు సలహాలు అందజేశారు.




## కౌలు రైతుల ధర్నాకు తరలిన
# రైతు సంఘం నాయకులు

అక్షర దర్బార్, తొర్రూరు: హైదరాబాదులో నిర్వహించిన కౌలు రైతుల ధర్నాకు రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి నేతృత్వంలో బుధవారం రైతులు, రైతు సంఘాల నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తొర్రూరు విశ్రాంతి భవనం వద్ద ధర్నాకు వెళ్లే వాహనానికి వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...2011 చట్టం ప్రకారం కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న పథకాల్లో వారికి రాయితీ కల్పిస్తూ రైతులకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నగరానికి ఏమైంది?

- కలకలం రేపుతున్న హత్యలు.. హత్యాయత్నాలు
- నిన్న ఒక్కరోజే రెండు వేర్వేరు ఘటనలు
- వరంగల్‌లో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ మర్డర్
- కాజీపేటలో వృద్ధుడిపై ఎటాక్..
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న కేసులు
- యథేచ్ఛగా గంజాయి వినియోగం, రవాణా ..
- విచ్చలవిడిగా వ్యభిచారం దందా..
- వరుస చోరీలు.. చైన్‌స్నాచింగ్‌లతో ఆందోళన..
- రౌడీషీటర్లపై నిఘా ఎక్కడ ?

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఓరుగల్లులో రౌడీయిజం మళ్లీ జడలు విప్పుతోంది. ప్రశాంతంగా ఉన్న నగరంలో అసాంఘిక శక్తులు అరాచకం సృష్టిస్తున్నాయి. హత్యలు, హత్యాయత్నాలతో క్రైమ్ రేట్ క్రమంగా పెరుగుతోంది. వివాహేతర సంబంధాలు, ఆర్థిక లావాదేవీలు, పాత కక్షలు.. హత్యలకు కారణమవుతున్నాయి. మరోవైపు చాపకింద నీరులా విస్తరిస్తున్న వ్యభిచారం, రోజు వెలుగులోకి వస్తున్న గంజాయి కేసులు, చైన్‌స్నాచింగ్‌లు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. 2023 పోలీస్ కమిషనరేట్ పరిధిలో 44 హత్యలు జరగగా.. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకే నెలకు సగటున నాలుగు చొప్పున హత్యలు జరగడం కలవరపెడుతోంది. తాజాగా నిన్న వరంగల్‌లో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్‌ను కిరాతకంగా హత్య చేయగా.. కాజీపేటలో వృద్ధుడిపై కత్తితో దాడిచేసి హత్యకు యత్నించడం కలకలంరేపింది. వరుస ఘటనలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. రౌడీ షీటర్లపై నిఘా లోపించడం వల్లే అరాచకాలు మితిమీరుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



## వరంగల్ లో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ హత్య..

వరంగల్‌లో బ్యాంకు రిటైర్డు మేనేజర్ ఎలిగేటి రాజమోహన్ (64) దారుణ హత్య కేసు పోలీసులకు మిస్టరీగా మారింది. నిందితులు కాళ్లు చేతులను గొలుసులతో కట్టేసి మృతదేహాన్ని కారులో వదిలివెళ్లారు. తల, మెడపై తీవ్ర గాయాలతో ఉన్న మృతదేహాన్ని కారులో తీసుకొచ్చి మంగళవారం తెల్లవారుజామున రంగంపేటలో వదిలి వెళ్లినట్లు సీసీ ఫుటేజీలో రికార్డయింది. కాగా, బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ హత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్యకు గురైన రాజ్‌మోహన్ భార్య మూడేళ్ల క్రితం మృతి చెందడంతో ఒంటరిగా ఉంటున్న అతడికి తెలిసిన వ్యక్తులే పథకం ప్రకారం ట్రాప్ చేసి హత్య చేశారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒంటరిగా ఉండడాన్ని గమనించిన వ్యక్తులే హత్య చేసినట్లుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. గుర్తు తెలియని మహిళ ద్వారా ట్రాప్ చేయించి మద్యం మత్తులో అతడిని హత్య చేసినట్లు ప్రచారం సాగుతోంది. అంతకుముందు అతడి ఒంటిపై ఉండే బంగారు ఆభరణాలు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## కాజీపేటలో వృద్ధుడిపై హత్యాయత్నం

కాజీపేటలో ఓ వృద్ధుడిపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. డీజిల్ కాలనీకి చెందిన ఆలువాల మాలకొండయ్య (75)పై మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచాడు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన కుమారుడిపై దాడిచేసి పారిపోయాడు. కాజీపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ టీవీ పుటేజ్ ఆదారంగా నిందితుడి కోసం గాలిస్తున్నారు. కాగా గాయాలపాలనై వృద్ధుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 70 ఏళ్ల మాల కొండయ్యపై యువకుడు దాడికి పాల్పడటం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అర్థిక వ్యవహారాలా.. లేక పాత కక్షల నేపథ్యంలో దాడికి పాల్పడి ఉంటారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## చెన్నారావుపేటలో దంపతుల హత్య

వరంగల్ జిల్లా చెన్నారావుపేటలో ఇంటి బయట నిద్రిస్తున్న దంపతులపై కత్తితో విచక్షణారహితంగా దాడిచేశాడు ఓ ఆటోడ్రైవర్. తన ప్రేమకు అడ్డుగా ఉన్నారని యువతి తల్లి దండ్రులను అత్యంత క్రూరంగా అంతమొందించాడు. భార్య అక్కడికక్కడే మరణించగా.. భర్త దవాఖానలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంకాగా, పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## రాయపర్తిలో తాజా మాజీ సర్పంచ్ ..

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బురహాన్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ రావు జూలై 8న తన ఇంట్లో హత్యకు గురయ్యాడు. మొత్తం 8 మంది నిందితులను నెల తర్వాత పోలీసుఉ అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దేవేందర్ రావు హత్యకు రాజకీయ కక్షలు, భూవివాదం కారణమని తెలిపారు. సఫారీ గ్యాంగ్ సహాయంతో ఈ హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. రూ. 30 లక్షల సుపారీ ఇచ్చి సూదుల దేవేందర్ రావును హత్యచేయించారని వెల్లడించారు.

## 19 కిలోల బంగారం చోరీ..

వరంగల్ జిల్లా రాయపర్తిలోని ఎస్బీఐ బ్యాంకులో దోపిడీ వ్యవహారం కొలిక్కిరావడంలేదు. గతనెల 19న గుర్తు తెలియని దుండగులు సినీ ఫక్కీలో భారీ చోరీకి పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలారం, సీసీ కెమెరాల వైర్లను కత్తిరించి, కిటికీ గ్రిల్సు తొలగించి 1 లాకర్ను గ్యాస్ కట్టర్ సహాయంతో తెరిచి 19 కిలోల బంగారు ఆభరణాలు (సుమారు రూ.15 కోట్లు విలువ) అపహరించు కుపోయారు. ఎలాంటి ఆధారాలు దొరక్కుండా, సీసీ కెమెరాల హార్డ్డిస్క్లను సైతం ఎత్తుకెళ్లిపోయారు. 14 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలిస్తున్నా ఇప్పటి వరకు దొంగలు దొరకలేదు.